పదో తరగతి సోషల్ పరీక్షా తేదీ మార్పు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అమరావతిలోని ఏపి ప్రభుత్వ పరీక్షల కార్యాలయం సంచాలకుల ఆదేశాల మేరకు సోషల్ పరీక్ష పదో తరగతి పరీక్షా తేదీని మార్పు చేసినట్లు జిల్లా పాఠశాల విద్యా శాఖ అధికారి వాసుదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31న రంజాన్ పండుగ సందర్భంగా సాంఘిక శాస్త్రం పరీక్ష ఏప్రిల్ 1వ తేదీకి మార్పు చేశారన్నారు. 31న రంజాన్ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారన్నారు. ఈ కారణంగా ఆ రోజు జరగాల్సిన పరీక్షను వాయిదా వేశారన్నారు. సోషల్ పరీక్ష ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకూ జరుగుతుందన్నారు. మార్పును విద్యార్థులు, పరీక్షా సిబ్బంది గమనించాలని కోరారు. అన్ని యాజమాన్య పాఠశాలల హెచ్ఎంలు, పరీక్ష నిర్వహణలో ఉన్న బాధ్యులందరూ ఈ విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాలన్నారు.

సమగ్ర విచారణ జరపాలి

- బాధితురాలు నాగాంజలికి పరామర్శ
- మెరుగైన వైద్యం బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి
- బొల్లినేని వైఖరి నిందితునికి మద్దతిస్తున్నట్టుగా ఉంది
- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

నాగాంజలిని పరామర్శిస్తున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి తదితరులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఫార్మా విద్యార్థి నాగాంజలి ఆత్మహత్యాయత్నం ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, నిందితుని కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి డిమాండ్ చేశారు. కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగాంజలిని ఐద్వా, ఎస్ఎఫ్ఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. నాగాంజలి బెడ్ దగ్గరకు వెళ్లి పరిశీలించారు. ఆరోగ్య స్థితి, అందుతున్న చికిత్స గురించి వైద్యులతో చర్చించారు. మహిళా సంఘాల నాయకుల ఎదుట తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆస్పత్రి జనరల్ మేనేజర్ రామరాజును కలిశారు. అవసరమైన మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, అందుకు నిపుణులను పిలిపించాలని కోరారు. అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడారు. నాగాంజలి పరిస్థితి విషమంగానే ఉందన్నారు. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఆమె సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని వైద్యులు చెప్పారన్నారు. అత్యంత దారుణమైన పరిస్థితుల్లో నాగాంజలి బలవన్మరణానికి పాల్పడిందన్నారు. పేద కుటుంబానికి చెందిన నాగాంజలి చదువుకోసం ఇక్కడికి రాకపోతే ఇటువంటి పరిస్థితి తలెత్తేది కాదంటూ సూసైడ్ నోట్లో పేర్కొందన్నారు. ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు.

నాగాంజలి తల్లిని ఓదారుస్తున్న ఐద్వా, మహిళా నాయకులు

కనీసం హోం మంత్రి కూడా పరామర్శించలేదన్నారు. పేరున్న యాజమాన్యం కావడంతో విద్యార్థులు, ప్రజల ఆందోళనలను పోలీసులు అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బాధితురాలు సూసైడ్ నోట్ వల్లే నిందితులు ఎవరో తెలుసుకోగలిగామన్నారు. ఆ లేఖే లేకుంటే నిందితుడే దర్జాగా పోస్టు మార్టం కూడా లేకుండా పంపించే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇంత జరుగుతున్నా అనకాపల్లి నుంచి వచ్చేందుకు తీరిక లేదా అంటూ హోం మంత్రి వంగలపూడి అనితను ప్రశ్నించారు. సాక్ష్యాధారాలను తారు మారు చేస్తున్నారన్నారు. బాధితురాలి ఫోన్ డేటాను, ఆమె నివసించిన ఫ్లాటులోని సిసి కెమెరా పుటేజీలను పూర్తిగా తొలగించినట్లు తెలిసిందని ఆమె తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. నిందితుడు నాగాంజలిని బ్లాక్మెయిల్కు పాల్పడ్డాడన్నారు. హాస్టల్లో నివసించే అమ్మాయిని తన పరిధిలో ఉన్న ఇంటికి వచ్చే విధంగా ఒత్తిడి పెట్టాడన్నారు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడన్నారు. అతనిపై రేప్ కేసు నమోదు చేశారో, లేదో వెల్లడించాలన్నారు. టూరిజంపై శ్రద్ధ చూపిస్తున్న సిఎం ఈ ఆత్మహత్యపై ఎందుకు స్పందించట్లేదన్నారు.

'శరీరాన్ని వాడుకుని ఇంత నీచంగా ప్రవర్తించిన మనిషిని ఎలా నమ్మాలని లేఖలో ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. 'నేను చదువుకున్న చదువు చనిపోవడానికే అన్న సంగతి గ్రహించలేకపోయాను' అంటూ తన జీవితాన్ని అంతం చేసుకునే ప్రయత్నం చేసిందన్నారు. ఇలాంటి రూపాల్లో ఆ అమ్మాయిని హింస పెట్టినట్లు సూసైడ్ నోట్ ద్వారా తెలుస్తుందన్నారు. **'కొట్టినా తిట్టినా ఓపిక పట్టి భరించాను. ఇక తట్టుకునే శక్తి లేదు. ఎవరికీ చెప్పాలన్నా బ్లాక్ మెయిల్ చేశాడు. వాడికి నా మీద కక్ష పడింది. వదల్లేదు. వాడుకున్నాడు. నేను చెడిపోయాను దాన్ని, ఇంతలా నమ్మి మోసపోయిన అమ్మాయి బతికి ఉండకూడదు. చనిపోతూ అబద్ధాలు చెప్పాల్సిన అవసరం లేదు.'** గుండెను పిండేసే ఈ ఘోష పాలకులకు పట్టదా? అని రమాదేవి ప్రశ్నించారు. ఆడపిల్లలకు, విద్యార్థినులకు రక్షణ కల్పిస్తామని ముఖ్యమంత్రి ఇంతవరకు ఒక ప్రకటన కూడా చేయలేకపోయారు. రెండు రోజుల క్రితం కలెక్టర్ల సమావేశంలో ఆడపిల్లల రక్షణ గురించి మాట్లాడకపోవడం ఈ ప్రభుత్వ నైజాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రశ్నించడానికే పార్టీ పెట్టానని చెప్పిన ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ ఏమయ్యారు? అని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు పద్మశ్రీ మాట్లాడుతూ బాధితురాలైన నాగాంజలి సామాన్య వ్యవసాయ కుటుంబం నుంచి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చిందన్నారు. ఆస్పత్రి యాజమాన్యం నిందితుడికి ఎందుకు అండగా నిలిచిందని ప్రశ్నించారు. హోం మంత్రి ఎక్కడ ఉన్నారన్నారు? ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో చేసిన వ్యాఖ్యలు భయపడుతున్నారా అన్నారు. అదే నిజమైతే హోం మంత్రికి తాము భరోసా ఇస్తామని, ఆమె ధైర్యంగా ముందుకొచ్చి మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై స్పందించాలని డిమాండ్ చేశారు. అంజలితో పాటు ఉన్న యువతులు ఏమయ్యారో అనేదానిపై మేనేజ్మెంట్ మాట దాటేసింది.

తదుపరి ఈ కేసును విచారణ చేస్తున్న డిఎస్పిని సంప్రదించారు. నిందితునికి బెయిల్ రాకుండా చూడాలని, త్వరిత గతిని విచారణ పూర్తిచేసి శిక్షించాలని కోరారు. సూసైడ్ నోట్ను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. కీలకమైన సాక్ష్యాలను పరిగణించి నిందితుని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో ఎస్ఎఫ్ఐ ఏలూరు జిల్లా కార్యదర్శి యామిని, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.తులసి, ఐద్వా జిల్లా అధ్యక్షులు జరీనా, జిల్లా ఉపాధ్యక్షులు కాశీ అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భవన్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

విద్యుత్ భారాలపై సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా విద్యుత్ భవన్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. విద్యుత్ భారాలను ఉపసంహరించాలని, స్మార్ట్ మీటర్లను బిగించొద్దని, ట్రూఅప్ ఛార్జీలను రద్దు చేయాలని నినదించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదరి వర్గ సభ్యులు బి.పవన్, నగర కార్యదర్శి కర్రి రామకృష్ణ మాట్లాడారు. ప్రజల పాలిట ఉరితాళ్లుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలకు, చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించారన్నారు. విద్యుత్ వినియోగదారుల అనుమతిలేకుండా దుకాణాలు, నివాస గృహాలకు మీటర్లు బింగించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. జిల్లాలో ఎక్కడ స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజలందరూ ప్రతిఘటించాలన్నారు. అదాని, షిర్డీ సాయి సంస్థలతో కుమ్మక్కయ్యి రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడి ఒప్పందాలు చేసుకొని మీటర్లు పెడుతున్నారని నాడు ఆరోపించిన వారే నేడు ఆ ఒప్పందాలను కొనసాగిస్తూ స్మార్ట్ మీటర్ బిగించడం నమ్మకద్రోహమేనన్నారు. సెకి ఒప్పందం రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లు పెడితే ఆర్థిక భారం పెరుగుతుందన్నారు. ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాన్నారు. బ్యాలెన్స్ పూర్తి కాగానే అర్థాంతరంగా విద్యుత్ సరఫరా నిలిచి పోతుందన్నారు. పేదలకు ఆంధకారమే మిగులుతుందన్నారు. ప్రతి మీటర్కు అయ్యే వ్యయం సుమారు రు.13 వేలను 96నెలల పాటు వాయిదాల పద్ధతిలో వినియోగదారుల నుంచే వసూలు చేస్తారన్నారు. వ్యవసాయ ఉచిత విద్యుత్కు ఎసరు పెట్టేందుకే పంపుసెట్లకు మీటర్లు బిగిస్తున్నారన్నారు. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు ఎస్ఎస్.మూర్తి, పూర్ణిమరాజు, పి.రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, సోమేశ్వరరావు, ఉమ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు : నిడదవోలు విద్యుత్ సబ్స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడారు. ప్రజలపై భారాలు వేయడంతో గత వైసిపి ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఎలాంటి తేడా లేదన్నారు. ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీల పేరుతో భారాలు వేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్ల జోలికి వెళ్లబోమని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకొచ్చిన తర్వాత వైసిపి ప్రభుత్వం బాటలోనే పయనిస్తుందన్నారు. టైం అఫ్ డే విధానం రద్దు చేయాలని, సెకి ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గంటి కృష్ణ, జి.డేనియేల్, యర్రా శ్రీను, ఉస్మాన్, రాఘవ, సత్యనారాయణ, వి.ప్రభాకర్, సురేష్, మోషే తదితరులు పాల్గొన్నారు

నిడదవోలులో...

రూ.2.70 లక్షలకు వేలం ఖరారు

ప్రజాశక్తి - గోపాలపురం

మార్కెట్లో ఆసీల వసూల కోసం నిర్వహించిన వేలం రూ.2.70 లక్షలకు ఖరారైందని ఇన్ఛార్జి ఎంపిడిఒ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి వేలం నిర్వహించామన్నారు. 23 మంది వేలానికి హాజరయ్యారన్నారు. శ్యామల కృష్ణారెడ్డి రూ.2.70 లక్షలకు ఆసీల వసూలు హక్కులను సొంతం చేసుకున్నారన్నారు. అలాగే ఎమ్కె.గాంధీ షాపింగ్ కాంప్లెక్స్లో 8 షాపులకు 2025 సంవత్సరానికి ఒక్కొక్క గదికి రూ.3,200 అద్దెకు ఇస్తున్నట్లు తెలిపారు. గత ఏడాదిలో ఒక్కొక్క గదికి రూ.2,800 వసూలు చేశామన్నారు. గదికి ఒక్కంటికి రూ.20వేలు డిపాజిట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వింత అమర ప్రసాద్ రెడ్డి, గ్రామ కార్యదర్శి వి.అనురాధ, కె.ప్రసాద్బాబు పాల్గొన్నారు.

రుణాల కోసం ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - చాగల్లు

రుణాల కోసం ఏప్రిల్ 2, 3, 4 తేదీల్లో మూడు రోజుల పాటు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ వీటికి హాజరుకావాలన్నారు. దరఖాస్తు, రైస్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఇన్కమ్ సర్టిఫికెట్లతో ఎంపిడిఒ కార్యాలయంలో హాజరవ్వాలన్నారు. 2న బ్రాహ్మణగూడెం, చంద్రవరం, దారవరం, మల్లవరం, గౌరుపల్లి, చిక్కాలకు సంబంధించి మొత్తం 317 మందికి ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. 3న కలవలపల్లి, మార్కొండపాడు, నందిగంపాడు, ఎస్.ముప్పవరం, ఊనగట్లలో 332 మందికి, 4న చాగల్లు, నేలటూరులో 333మందికి మండలంలో మొత్తంగా 982 మంది దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

15 శాతం వృద్ధి సాధనే ధ్యేయం

సమావేశంలో కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ ఏడాది 15 శాతం వద్ధి రేటును సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వ్యవసాయ, హార్టికల్చర్, పశు సంవర్ధక, మత్స్యశాఖ అధికారులు జివిఎ వృద్ధి రేటు పెంచే ప్రయత్నంలో అందించిన నివేదికలను ఫలవంతం చేయడంలో మండల స్థాయి నుంచి ఫలితాలు సాధించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో ప్రణాళిక ఆచరణలో ఉండాలన్నారు. వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు పెంచే దిశలో పంట మార్పిడి, మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న పంటల సాగు, పొలాలు గట్లపై అంతర పంటల, పశువుల దాణా, గడ్డి సాగు విస్తీర్ణం పెంచడంపై దృష్టి పెట్టాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

మెరుగైన అధిక దిగుబడులను సాధించేలా అవసరమైన విత్తనాల పంపిణీ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు చేపట్టాల్సి ఉందన్నారు. వ్యవసాయ రంగంలో దశల వారీగా పంట మార్పిడి విధానాలు అమలు చేయాలన్నారు. హార్టికల్చర్, పశు సంవర్ధక, మత్స్య శాఖరంగంలో కూడా ఆవిష్కరణలుండాలన్నారు. సాగు భూమిని 100 శాతం వినియోగంలోకి తేవాలన్నారు. ఇప్పటికే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఒక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని, వాటిని మండలాలు వారీగా అమలు చేసే బాధ్యత జిల్లా అధికారులు చేపట్టాలని ఆదేశించారు. రైతుల్లో అవగాహన కల్పించడం ద్వారా నూతన ఆవిష్కరణలు చేపట్టల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో తగిన వృద్ధి రేటును సాధించేలా జిల్లా యంత్రాంగం తరపున అందచేసిన ప్రణాళికలకు సిఎం ఆమోదం తెలిపారన్నారు. దీంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు.

వ్యవసాయంలో 17.57శాతం, హార్టికల్చర్లో 16.33శాతం, పశు సంవర్ధకంలో 19.76 శాతం, వెరసి వ్యవసాయ అనుబంధ రంగాలలో 40.62 శాతం వద్ధి రేటును సాధించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇండస్ట్రీ అనుబంధ రంగాల్లో 18.01 శాతం, పర్యాటక, సేవ, రియల్ ఎస్టేట్, రవాణా తదితర రంగాల్లో 41.37 శాతం వృద్ధి రేటును సాధించేలా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య సేవలు, పౌర సేవలు అందించే క్రమంలో నిబద్ధత, జవాబుదారీతనం ఉండాలని సిఎం ఆదేశించారన్నారు. ఈ సమావేశంలో జెసి ఎస్.చిన్నరాముడు, రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, ఆర్డిఒలు ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, సిపిఒ ఎల్.అప్పలకొండ, డిఎఒ ఎస్.మాధవరావు పాల్గొన్నారు.

500 మందికి ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపులంక నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో ఈ-శ్రమ రిజిస్ట్రేషన్ను శుక్రవారం నుంచి ప్రారంభించారు. నర్సరీ రైతులు, రైతు కూలీలు, నర్సరీల్లో వివిధ విభాగాల్లో పనిచేసే వారు సుమారు 500 మంది ఈశ్రమ్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మరో రెండు రోజులు క్యాంపు ఉంటుందని, మిగిలిన వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప కోరారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు 1వ సర్కిల్ షేక్ జాబినా, 3వ సర్కిల్ విజయ్ ప్రకాష్, 4వ సర్కిల్ ఎం.లలిత కుమారి, జూనియర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వందన పాల్గొన్నారు..

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని ఎనిమిది మందికి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్కు సంబంధించిన రూ.2,52,666 విలువైన చెక్కులను ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు శుక్రవారం పంపిణీ చేశారు. బల్లిపాడుకు చెందిన పాతాళ బాలఅభిషేక్కు రూ.31,500, పెద్దేవంలో జవ్వాది భూషణంకు రూ.20,524, ప్రక్కిలంకలో ఎం.రవళికి రూ.25వేలు, తిరుగుడు మెట్టలో సాలి శివన్నారాయణకు రూ.30,787, మల్లంపల్లి ప్రకాశంకు రూ.37,100, వేగేశ్వరపురం గుర్రం నాగమణికి రూ.45,655, అడ్డాల సుప్రియకు రూ.25వేలు, జంగా సూర్యనారాయణకు రూ.37,100 విలువ చేసే చెక్కులను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, జనసేన అధ్యక్షులు గంటా కృష్ణ, కూటమి నాయకులు ఇందుగుల రామకృష్ణ, కాకర్ల శ్రీను, కైగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రఘుదేవపురంలో 'జనవాణి'

ప్రజాశక్తి - సీతానగరం

రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ శుక్రవారం రఘుదేవపురంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇంటి నిర్మాణాలకు సంబంధించిన గృహనిర్మాణ బిల్లుల బకాయిలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ప్రజల సంక్షేమం తన ధ్యేయమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నానని అన్నారు. కొన్ని అర్జీలను ఆయన అక్కడికక్కడే పరిష్కరించారు. ఎంపిడిఒ భారతి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎపిఒ నాగశేషవేణి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

ప్రజాశక్తి- రాజాగనగరం

గాడాలలోని జడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. రాజమండ్రి 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి బి.పద్మ ముఖ్య వక్తగా హాజరయ్యారు. చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాధవి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



గోదావరి జలాలను అందించాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

తొర్రేడు గ్రామ ప్రజలకు గోదావరి జలాలను తాగునీరుగా అందించాలని న్యాయవాది రాయుడు ప్రవీణ్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. తొర్రేడు నుంచి సీతానగరం వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందన్నారు. ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలపై పలుమార్లు విన్నవించినా ఎవరూ పట్టించుకోవట్లేదన్నారు. కూటమి ప్రభుత్వం చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. తొర్రేడు ప్రజల తరుపున రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉన్నతాధికారుకులకు ఈ మేరకు విజ్ఞాపన పత్రాలు పంపించినట్లు తెలిపారు

ఆర్ట్స్ కళాశాలలో పీజీ సెట్ ఉచిత శిక్షణ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2 నుంచి పీజీ సెట్-2025కు మ్యాథమెటిక్స్ ఫ్రీ కోచింగ్ ఇస్తున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్ను ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర, గణిత విభాగాధిపతి జి.చంద్రశేఖర్ శుక్రవారం ఆవిష్కరించారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. ఫ్రీ కోచింగ్ కు సంబంధించి రిజిస్ట్రేషన్లకు 9441686669, 9491692923, 9010363567, 9441240915 నెంబర్లను సంప్రదించాలన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి- తాళ్లపూడి

వేసవి నేపథ్యంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, ఎండ బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఒ జె.సంధ్య అన్నారు. శుక్రవారం తాళ్లపూడిలోని పలు ప్రయివేటు ఆసుపత్రుల్లో తనిఖీలు చేశారు. అనంతరం తాళ్లపూడి పిహెచ్ఇసలో విలేకరులతో మాట్లాడారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. వద్ధులు, చిన్నారులు, బాలింతలు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట తాళ్లపూడి పిహెచ్సి వైద్యాధికారి హారికాగుప్త ఉన్నారు.



నూతన కార్యవర్గం ఇదే...

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శోభనాద్రిశాస్త్రి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ది రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పివిఎస్కె.శోభనాద్రిశాస్త్రి, కార్యదర్శిగా పి.రమేష్ ఎన్నికయ్యారు. జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా అల్లంపల్లి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీగా మల్కా శ్రీనివాస్, లైబ్రరీ సెక్రటరీగా బి.సుధాకర్, ట్రెజరర్గా కర్రా హనుమంతరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ విభాగంలో గెడ్డం రాజ్కుమార్ ఎన్నికయ్యారు. లేడి రిప్రజెంటేటివ్ గేడి రాజేశ్వరి ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్ 30 సంవత్సరాల విభాగంలో డివివి.త్రినాథ్, 20 సంవత్సరాల విభాగంలో కె.సుమన్పాల్, 5 నుంచి 10 సంవత్సరాల విభాగంలో బివివిఎస్.నాగసాయి, తాటాలం విఎస్.పాండురంగారావు, 2 నుంచి 5 సంవత్సరాల విభాగంలో డి.సాయి ప్రశాంత్, తాటిపాక శ్రీధర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీకి ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-కడియం

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2018, 2019 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివి ప్రతిభ చూపిన విద్యార్థులను శుక్రవారం సత్కరించారు. మెరిట్ సాధించి నూజివీడు ట్రిపుల్ ఐటిలో సీట్లు పొందిన పాటి సత్యప్రసన్న, యర్రంశెట్టి సౌమ్య, పోసి మంజులను పాఠశాల సిబ్బంది శుక్రవారం ఘనంగా సత్కరించారు. ట్రిపుల్ ఐటిలో ఇంజినీరింగ్ పూర్తి చేసుకుని మద్రాస్, బెంగుళూరులో క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు పొందిన సందర్భంగా హెచ్ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. స్టాఫ్ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకోవాలన్నారు. ఉద్యోగాలల్లో స్థిరపడిన ప్రసన్న, మంజులలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు అక్షయ, నాగమణి, పద్మశ్రీ, ఉపాధ్యాయులు శరత్బాబు, శ్రీనివాస్, వీరబాబు పాల్గొని అభినందించారు..

47 మెట్రిక్ టన్నుల బియ్యానికి వేలం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం ఎంఎల్ఎస్ పాయింట్లో 47 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యానికి వేలం శుక్రవారం నిర్వహించామని డిఎస్ఒ ఎం.నాగాంజనేయులు తెలిపారు. కేజీ బియ్యం రూ.25.25 పైసలకు నల్లజర్లకు చెందిన వినాయక ట్రేడర్స్ దక్కించుకున్నారన్నారు.

'ఆర్ట్స్' విద్యార్థుల చారిత్రక ప్రాంతాల సందర్శన

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

చారిత్రక ప్రదేశాలను ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు శుక్రవారం పర్యటించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర పర్యవేక్షణలో ఈ యాత్ర సాగింది. ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమై యాత్ర కడియం నర్సరీలు, ద్రాక్షారామం ఆలయం, కాకినాడ పోర్ట్, కోరంగి ఫారెస్ట్, యానాం వంటి ప్రదేశాలను సందర్శించి తిరిగి రాజమండ్రికి చేరుకుంది. విద్యార్థులు చారిత్రక, సాంస్కృతిక, భౌగోళిక, పర్యావరణ అంశాలపై అవగాహన పొందారు. పురావస్తు కళాఖండాలు, ద్రావిడ ఆలయ శిల్పశైలి, ఫ్రెంచ్ వలస ప్రభావం, జీవవైవిధ్యం రక్షణ, కాకినాడ ఓడరేవు ప్రాముఖ్యతపై అధ్యయనం చేశారు. విభాగాధిపతి డాక్టర్ బి. అంజనీకుమారి, అధ్యాపకులు పి. తులసి కుమారి, వరప్రసాద్ పాల్గొన్నారు.

యాత్రకు వెళ్లిన విద్యార్థులు

నేరాలు ఘోరాలు

సెంట్రింగ్ కూల్చివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని తాళ్లపొలంలో పిల్లి శేషారత్నం అనే మహిళ తన సొంత భూమిలో ఇల్లు నిర్మించుకొనచుండగా శుక్రవారం శ్లాబ్ కోసం సెంట్రింగ్ నిర్మించారు. గ్రామ సర్పంచ్ అయిన కట్ట గోవిందు ఆ స్థలంలో సరిహద్దు తనకి ఉందంటూ గొడవకు దిగారు. దీంతో శేషారత్నం తన వద్దన్న డాక్యుమెంట్ చూపించింది. అయినప్పటికీ శ్లాబ్ చేయడం కుదరదు అంటూ సెంట్రింగ్ కర్రలు కూల్చివేశారు. తన ఇంటి నిర్మాణాన్ని ఆపికూల్చివేసి, ఇంటి నిర్మాణం ఆపివేయడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన ఇంటి నిర్మాణం అడ్డుకోవడమే కాక, మొత్తం కూల్చివేస్తానని బెదిరించినట్లు ఆ ఫిర్యాదులు ఆమె పేర్కొంది. దీనిపై ద్రాక్షారం ఎస్ఐ లక్ష్మణ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు

తల్లిదండ్రులు మందలించారని ఆరుగురు విద్యార్థుల పరార్

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని కండ్రిక పేటకు చెందిన ఆరుగురు మైనర్ విద్యార్థులు పరారైన ఘటనపై శుక్రవారం కేసు నమోదయింది. ఈ మేరకు ఈనెల 24 నుంచి విద్యార్థులు పరారైనట్లు తల్లిదండ్రుల ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ ఎం.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని కండ్రిక పేటకు చెందిన కొమరగిరి కరుణ, స్థానిక బొబ్బ జయశ్రీ జడ్పి గర్ల్స్ హైస్కూల్ నందు 8వ తరగతి చదువుతుందన్నారు. అలాగే కొమరగిరి పుష్ప 6వ తరగతి, గంధం సత్యనారాయణ 8వ తరగతి, మద్రి సంతోష్ 7వ తరగతి, కొమరగిరి పండు 6వ తరగతి స్థానిక కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్ నందు చదువుతున్నారు. కొమరగిరి మారుతి 7వ తరగతి రామచంద్రపురం పైలవసి స్కూల్‌లో చదువుతున్నాడు. ఈ ఆరుగురు విద్యార్థులు తమ తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుండి వెళ్లిపోయారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్నారు. విద్యార్థుల ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ కోరారు.

పాము కాటుతో యువతి మృతి

ప్రజాశక్తి -మామిడికుదురు

ఆదుర్రులో కంచి మోహనరావు మంగాదేవిల కుమార్తె కంచి శతి ప్రియ (24) పాము కాటుకు గురై రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. ఆమె ఉదయం 6 గంటల సమయంలో బట్టలు ఉతుకుతుండగా చేతి మీద పాము కాటు వేసింది. దీంతో ఆమెను స్థానికుల వెంటనే రాజోలు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నగరం హెడ్ కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు 216వ జాతీయ రహదారిలో ఎస్‌బిఐ ఎదురుగా శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామము జంగాల పుంతకు చెందిన ఇంగువ ఏడుకొండలు(50) అక్కడకక్కడే మృతి చెందాడు. పాలకొల్లు నుంచి అప్పనపల్లి వెళ్తున్న బస్సు వెనుక భాగము మృతుని మోటారు సైకిల్ కి తగిలిందని సానికులు చెబుతున్నారు దీనిపై నగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సి హెచ్ కె ఎన్.ప్రసాద్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందాడు. ఉప్పలగుప్తం పంచాయతీ మధురపేట కు చెందిన అవివాహిత యువకుడు మధుర రాజేష్ (30) శుక్రవారం సాయంత్రం రాజేష్ తండ్రి టిడిపి నాయకుడు మధుర నరసింహమూర్తి సాగు చేస్తున్న సొంత చెరువుల వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన రాజేష్ ఐ టిడిపి సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా పని చేస్తున్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య చెప్పారు. గతంలో వాయిదా పడిన పలు అంశాలతో పాటు 56 అంశాలతో అజెండాను పొందుపరిచినట్లు తెలిపారు. సమావేశానికి అందరు సభ్యులు ఆయా శాఖల అధికారులు తప్పక హాజరవ్వాలని చైర్‌పర్సన్ అరుణ కోరారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

నాయీ బ్రాహ్మణుల నిరసన

ప్రజాశక్తి -పిఠాపురం

తమ జీవనోపాధిని దెబ్బతీసేలా కార్పొరేట్ స్థాయి సెలూన్ షాపులకు అనుమతులు మంజూరు చేయవద్దంటూ పిఠాపురం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు నిరసన తెలిపారు. స్థానిక సూర్యరాయ గ్రంథాలయ హాలులో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వరకు ప్ల కార్డులతో ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధన్వంతరి నాయీ బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కింతాడ సత్యనారాయణ మాట్లాడారు. కార్పొరేట్ స్థాయి హంగులు, ఆర్భాటాలతో సెలూన్ షాపులు వేరే కులాల వారు నిర్వహించడంతో తమ జీవన భృతి దెబ్బతింటోందన్నారు. కులవృత్తిని నమ్ముకుని తాము ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయంవరపు భద్రరావు, మెల్లిపాక నాగబాబు, నల్లమిల్లి అర్పణ కుమార్, సత్యనారాయణ మూర్తి, తాతారావు, పి.మంగ, వెంకటపతి పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు

ప్రజాశక్తి - యానాం

నిరసన తెలుపుతున్న స్థానికులు

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని మెట్టకూరు వార్డు ప్రజలు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్థానిక గోపాల్ నగర్‌లోని పవర్ గ్రిడ్ వద్ద డంపింగ్ యార్డ్ పెట్టొద్దని ఎనిమిది రోజులుగా నిరసన తెలియజేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ గ్రామానికి ఆనుకుని స్కూల్స్, నవోదయ విద్యాలయ, నివాసాలు ఉన్నాయని మునుముందు రోజుల్లో అక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు అనారోగ్య సమస్యలకు దారి తీస్తాయన్నారు. పోలీస్ బందోబస్తుతో చెత్తను డంప్ చేయడం సరికాదన్నారు. ఇదే కొనసాగితే నిరవధిక నిరాహార దీక్ష చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను సైతం బహిష్కరిస్తామన్నారు. ఆర్ఎఒ నిరంకుశ నిర్ణయాలు మానుకోవాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు తమకు అండగా ఉన్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే దీనిపై స్పందించి, తమ గ్రామంలో డంపింగ్ యార్డ్ పెట్టే ఆలోచన మానుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

ఇండస్ట్రియల్ విజిట్‌కి విద్యార్థులు

ప్రజాశక్తి యానాం

స్థానిక మహాత్మా గాంధీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఇండస్ట్రియల్ విజిట్‌కి వెళ్లారు. ఈ మేరకు కాకినాడలోని పోర్టు రైల్వే స్టేషన్ కోచ్‌ల తయారీ విధానం, విడి భాగాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ సాయంతో ఇండస్ట్రియల్ విజిట్ విజయవంతంగా ముగించుకున్నారు.

ఘనంగా ఫిట్ ఇండియా సైక్లింగ్

ప్రజాశక్తి - యానాం

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచనల మేరకు ఫిట్ ఇండియా సైక్లింగ్ ఘనంగా ప్రారంభించారు. ఈ మేరకు స్థానిక బాలయోగి క్రీడా ప్రాంగణంలో సాయ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో యువకులు సైక్లింగ్ రైడ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ సైక్లింగ్ ప్రాముఖ్యతను వివరించారు. సైక్లింగ్‌ను ఆరోగ్యకరమైన రవాణా మార్గంగా ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సైక్లింగ్ శారీరికంగా, మానసికంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని రూపొందించడంలో సహాయపడుతుందన్నారు. సైక్లింగ్ పర్యావరణానికి పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో వైద్యులు, జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, కార్పొరేట్ నిపుణులు, యువత ఆదివారం ఒక గంట పాటు సైక్లింగ్ రైడ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

దాట్లకు కళారత్న పురస్కారం

ప్రజా శక్తి - యానాం

ఎపి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కళారత్న (హంస) పురస్కారం ప్రముఖ కవి, కథకుడు దాట్ల దేవదానం రాజు అందజేస్తున్నట్టు సాంస్కృతిక శాఖ డైరెక్టర్, కన్వీనర్ ఆర్.మల్లికార్జునరావు శుక్రవారం తెలిపారు. రూ.50 వేల నగదు, హంస ప్రతిమ, సర్టిఫికెట్, శాలువాతో సత్కరిస్తారన్నారు. విశ్వావసు ఉగాది వేడుకల సందర్భంగా ఆదివారం జరిగే ప్రత్యేక సభలో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అందుకుంటారన్నారు. కథకుడిగా, కవిగా, విమర్శకునిగా, చరిత్రకారునిగా సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న దేవదానం రాజును పురస్కారం స్వీకరిస్తున్నందుకు కవి, కవి సంధ్య అధ్యక్షుడు, కళారత్న డాక్టర్ శిఖామణి అభినందించారు.

ఐడియల్ కళాశాలలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక సామర్లకోట రోడ్ ఐడియల్ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ, ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ ఫిజిక్స్, ఇన్ అడ్వాన్స్డ్ నానోమెటీరియల్స్ అండ్ నానో టెక్నాలజీ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు తొలి రోజు శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, సెమినార్ చీఫ్ పాట్రన్ డాక్టర్ పి.చిరంజీవినీ కుమారి స్వాగతోపన్యాసం చేస్తూ నేడు ప్రస్తుత సమాజంలో అనేక సాంకేతిక మార్పులు సంభవిస్తున్నాయని, నూతన ఆవిష్కరణలు, నానో స్కేల్ పరిణామాలతో కొత్త పదార్థాలు, టెక్నాలజీ అభివృద్ధి చేయడంలో రసాయన, భౌతిక శాస్త్ర సన్నిహిత పరిశోధనలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. సీనియర్ సైంటిస్ట్ ముదిత్ దీక్షిత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి చక్కని అంశంపై మంచి ఆలోచనతో విద్యార్థులను ఆలోచించగలిగేలా ఈ కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. ఓఎన్‌జిసి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ అండ్ ఎసెట్ మేనేజర్ రత్నేష్ కుమార్ సెమినార్ ప్రోసీడింగ్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. గౌరవ అతిథి ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ప్రొఫెసర్ బి.జగన్ మోహన రెడ్డి మాట్లాడుతూ నానో టెక్నాలజీ ఇప్పుడు మరింత విస్తతంగా దూసుకు పోతోందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు సూక్ష్మస్థాయికి ఎదిగాయన్నారు. టెక్నికల్ సెషన్ చైర్‌పర్సన్స్‌గా ప్రొఫెసర్ ఎస్‌విజివిఎ. ప్రసాద్, ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.నూక రాజు, రిసోర్స్ పర్సన్‌గా జమ్ముకాశ్మీర్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఆర్.బాలాజీరావు ఆన్‌లైన్ ద్వారా వివిధ అంశాలను వివరించారు. సదస్సు ముఖ్య ఉద్దేశాన్ని కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ హెడ్, ప్రోగ్రాం కన్వీనర్ కె.రాజేంద్ర కుమార్ తెలిపారు. తొలి రోజు జాతీయ సదస్సుకు ప్రిన్సిపల్ డాక్టర్ టి.సత్యనారాయణ, సభాధ్యక్షులుగా వ్యవహరించగా ఫిజిక్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కుమారి ఎం.సిరి స్వాగతం పలికారు. జివి.కృష్ణంరాజు, జివికె.వర్మ, డాక్టర్ జి.స్టీవెన్ రాజు, వి.నాగేశ్వరరావు, వైఆర్ఎల్. చౌదరి, డి.విశ్వనాథ రాజు, ఎం.మాచరరావు, డాక్టర్ వై.అయ్యన్న, బి.శ్రీనివాస్, ఆర్ఎస్.నారాయణ, దేవి పాల్గొన్నారు.

ఆదిత్యలో పలువురికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గండేపల్లి

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ ఆదిత్య యూనివర్సిటీ, సూరంపాలెం అపోలో హెల్త్ సెంటర్ ఆధ్వర్యాన శుక్రవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో పలువురికి వైద్య సేవలందించారు. ఈ శిబిరంలో డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్వేశ్వరరావు, డాక్టర్ సంధ్య పితాని, వైద్య సేవలందించారు. శిబిరంలో అధ్యాపకులకు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన, నివారణ చర్యలు సూచనలు అందించారు. ఈ శిబిరం విజయవంతంగా ముగిసిందని డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్ క్యాంపస్ లైఫ్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వర ప్రసాద్, రోటరాక్ట్ క్లబ్ సభ్యులు వివి.శ్రీమన్నారాయణ తెలిపారు. సూరంపాలెంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ దంత వైద్య నిపుణులు డాక్టర్ హర్షిత్ కుమార్, డాక్టర్ గోవింద్ రాజకుమార్, డాక్టర్ సుదర్శన్ కుమార్ పాల్గొని దంత పరీక్షలు నిర్వహించారు. యూత్ రెడ్ క్రాస్ సభ్యులు పి.శివ కుమార్, వాలంటీర్లు సహకారం అందించారు.

మెప్మా బజారును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సెంటర్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన మెప్మా బజారును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి డ్వాక్రా మహిళ స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం, బ్యాంకులు అనేక రకాలుగా చేయూతనిస్తున్నాయన్నారు. ఈ సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు స్వయంగా తయారు చేసిన వస్త్రాలు, తినుబండారాలు, పచ్చళ్లు, ఆట వస్తువులు తదితర సరుకులను ఈ బజారులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎం ఎం.భ్రమరాంబ, సిఒలు శ్రీదేవి, నర్గీస్, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షులు గొల్లపూడి మంగతాయారు, కార్యదర్శి పూల భవానీ లక్ష్మి, కోశాధికారి నెల్లిపూడి విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడు బిహెచ్.మహాలక్ష్మి, టిఎల్ఎఫ్ ఆర్‌పి సత్యవాణి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మెరుగైన ఆరోగ్యం

ప్రజాశక్తి - కాజులూరు

ప్రకతి వ్యవసాయంతో వ్యవసాయం చేసినట్లయితే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి వి అశోక్ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకతి వ్యవసాయంలో భాగంగా ప్రకతి వ్యవసాయం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్ ధనలక్ష్మి విచ్చేసి ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ సహాయకులకు మరియు డ్వాక్రా సంఘాలకు ఉమ్మడిగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అశోక్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకుని ఆరోగ్యవంతమైన పంటలను పండించే విధంగా వ్యవసాయ సహాయకులు తగు సూచనలు చేయాలని సూచించారు. ఎపిఎం సురేష్, ట్రైనర్ సత్యవతి, మామిడిశెట్టి రామకృష్ణ, అనివిళ్ల ప్రకాష్, దుర్గాప్రసాద్, నాగేంద్ర శిరీష పాల్గొన్నారు.

ఉగాది వేడుకలకు పట్టు వస్త్రాల వితరణ

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో నిర్వహించే ఉగాది, శ్రీరామనవమి వేడుకలకు ఖరీదైన పట్టు వస్త్రాలు దీక్ష వస్త్రాలను దాతలు సమర్పించారు. విశాఖపట్నంకు చెందిన మల్లెల వీర రాఘవరావు, దువ్వకు చెందిన కాశీ, విశాఖపట్నం లక్కీ షో రూమ్ అధినేత శ్రీనివాసరావు దత్తయ్య వంటి దాతలు శుక్రవారం కొండపైన దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సుబ్బారావు, చైర్మన్ ఐవి రోహిత్‌కు వీటిని అందజేశారు. ఇఒ కె.కొండలరావు, పేరూరు గాంధీ పాల్గొన్నారు.

యువతకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

కాకినాడ సెజ్ ప్రాంతంలో ఉన్న నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 100 మంది యువతీ, యువకులకు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్స్, కె.నిత్యానంద రెడ్డి, పి.శరత్‌చంద్రారెడ్డి ఆదేశాల మేరకు శిక్షణ పూర్తి చేసుకున్న యువతి మూలపేటలో ఉన్న అరబిందో ఫార్మా కార్యాలయంలో కాకినాడకు చెందిన సైకాలజిస్ట్, కెరీర్ కౌన్సెలింగ్ నిపుణులు డాక్టర్ దామెర విజయలక్ష్మి, సర్టిఫికెట్లు అందజేసినట్టు అరబిందో ఫౌండేషన్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతగా ఉన్నప్పుడే ఎంత ఎక్కువ మన మేధస్సును ఉపయోగించగలిగితే ఏదైనా సాధించగలమన్నారు. గ్రామీణ ప్రాంతాల యువతకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిపుణులైన ఫ్యాకల్టీతో యువతకు బేసిక్ కంప్యూటర్ ప్రోగ్రాం ఎమ్మెస్ ఆఫీస్, ఎక్సెల్, వర్డ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వంటి ప్రోగ్రాలు కోచింగ్ అందించి ఉన్నత శిఖరాలను అవరోధించే విధంగా తీర్చిదిద్దడం ద్వారా ఉన్నత స్థానంలో ఉంటారన్నారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సత్యదేవుని హుండీల ఆదాయం రూ.4.76 కోట్లు

ప్రజాశక్తి-శంకవరం

అన్నవరం సత్యదేవునికి హుండీలలో వేసిన కానుకల లెక్కింపు ద్వారా రూ.4,76,435,00 ఆదాయం లభించింది. శుక్రవారం కొండపైన ఇఒ సుబ్బారావు, చైర్మన్ ఐవి.రోహిత్ సమక్షంలో అధికారులు వివిధ హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ఈ లెక్కింపులో నగదుతో పాటు 25.8 మిల్లీగ్రాములు బంగారం 512 గ్రాముల వెండి ఇంకా వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పురోహితులు శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

ద్రాక్షారామ పాలక వర్గ పంచాయతీ సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత మూడు సార్లుగా వాయిదా పడుతూ వస్తున్న ద్రాక్షారామ గ్రామ పంచాయతీ పాలకవర్గ సమావేశం డిఎల్‌పిఒ ఆదేశాలతో శుక్రవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాలక వర్గం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో ఇఒపిఆర్‌డి సలట్ రాజు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ నెలలో ముగుస్తున్న ఆశీలు పాటలు వచ్చేనెలలో నిర్వహించే ఒదుకు, అదే విధంగా పంచాయితీ షాపింగ్ కాంప్లెక్స్ లకు అద్దెల పునరుద్ధరణ, ఆక్రమిత భూములకు పన్నులు వసూలు, పంచాయితీకి అవసరమైన సరుకుల కొనుగోలుకు టెండర్లు విషయాలపై సభలో చర్చించారు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎ.యస్. నెం. 108/2023

పార్టీలు:
గుడాల మంగతాయారు -అప్పిలెంటు
మరియు
దంటు నరసింహా గౌతమ్ వగైరా -రెస్పాండెంటులు

2. శీలబోయిన అదిత్, (తండ్రి) కిరణ్ కుమార్, హిందువు, వయస్సు 35 సం॥లు, వ్యాపారము, డోరు నెం. 42-494/1, ప్లాటు నెం. 73, స్ట్రీట్ నెం.7, గాయత్రి నగర్, మౌలాలి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

3. వెలిచెట్టి లక్ష్మి, (భర్త) శ్రీ సత్యనారాయణ, హిందువు, వయస్సు 67 సం॥లు, గృహిణి, డోరు నెం. 54-7-13, శీలా నగర్, ఎ.వి.ఎ.రోడ్డు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.

పై అప్పిలెంటు రాజమహేంద్రవరం 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారు ఓ.యస్. నెం. 450/2015 దావాలో జారీ చేసిన డిక్రీ రద్దుపరచమని దాఖలు చేసిన పై అప్పీలులో మీ హాజరుకు గాను పై కోర్టులో ది. 16-04-2025వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 16-04-2025వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై అప్పీలు మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్
డోరు నెం. 86-11-11/1
వాడ్రేవునగర్, తిలక్‌రోడ్డు, రాజమహేంద్రవరం

In the Court of the Hon'ble Principal District Judge at Rajamahendravaram, E.G.District
M.V.O.P. No. 352/2023

Between:
Kantipam Laxmi Prasanna ...*Petitioner*
(Petitioner being minor rep. by his father and natural guardian Kantipam Nageswara Rao, S/o. Nookaraju, Hindu, Male, aged 39 years, R/o. D.No. C-56, Gannavaram Metta, Yerakabhoopati Agraharam, Nathavaram Mandal, Visakhapatnam District - 533115)
AND
Koruprolu Achyutha Surya Prakash and 2 Others ...*Respondents*

R-1: Koruprolu Achyutha Surya Prakash, S/o. Venkata Rathnam, aged 38 years, Hindu, Male, Owner cum Driver of Tractor bearing reg. No. AP 05 DR 2091 cum Trailer bearing reg. No. AP 05 TD 4109, R/o. D.No. 1-2, Balarampuram Village, Rowthulapudi Mandal, E.G.District - 533 406, Kakinada DMC.

The 1st respondent mentioned above may take notice that the above O.P. filed by the petitioner claiming compensation under M.V. Act, is posted to 11-04-2025, for service of notice to the said 1st respondent by way of paper publication and hence the 1st respondent may take notice that he has to attend the Court **at 10.30 A.M. on 11-04-2025** and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.
Rajamahendravaram
Dt: 22-03-2025
C.RAMA KRISHNA
Advocate for the Petitioner

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 5193 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri.S.Venkateswara, ...Defendant

To
Sri.S.Venkateswara Rao, S/o. Sundaramma.S, Aged about 66 years, Occ: Retd.Employee, R/o. H.No.1-15, Kanchara Line, Dowlaswaram, Rajahmundry, A.P.-533200.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 2,57,239-68ps wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 06-05-2025.

In case of your failure to attend before the Court on 06-05-2025 at 10-30 A.M.either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2684 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri. P.Bhaskara Rao, ...Defendant

To
Sri.P.Bhaskara Rao, S/o.Venkata Rao, Aged about 62 Years, Occ: Employee, R/o. Flat No.13, Swathi Apts, Kakinada, A.P-533005.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 1,67,629-54ps wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 17-04-2025.

In case of your failure to attend before the Court on 17-04-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 5727 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Sri. Dulam Suryanarayana ,, ...Defendant

To
Sri. Dulam Suryanarayana S/o. Timaraju, Aged about 51 years, Occ: Business, R/o. H.No.72-2-14/26, Babanagar AVA Road, Near Gail Office Backside, Rajahmahendravaram, Andhra Pradesh-633101.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 3,88,988-79 ps to wards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 08-05-2025.

In case of your failure to attend before the Court on 08-05-2025 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

ఇఫ్తార్‌తో మత సామరస్యం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

భారతదేశం మతసామరస్యానికి ప్రతీక అని ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి అన్నారు. స్థానిక జామియా మసీదులో కూటమి జిల్లా నాయకులు బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరమత సహనానికి లోబడి వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మూది నారాయణస్వామి, జ్యోతుల పెదబాబు, చిక్కాల లక్ష్మణరావు, ఎండగుండి నాగబాబు, జొన్నాడ వీరబాబు, పలివెల శ్రీను, షేక్ దిల్బర్ హుస్సేన్, షేక్ షకీల్ ఉన్నారు.

నేడు గంగాలమ్మ జాతర

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీ శ్రీరంగనాయకపురం, గుత్తులవారిపాలెం గ్రామాలు సంయుక్తంగా నిర్వహించే గంగాలమ్మ జాతర శనివారం జరగనుంది. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో గంగాలమ్మ గరగను ఆలయ కమిటీ ప్రతినిధులు రెండు గ్రామాల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి రెండు గ్రామాల సరిహద్దుల్లో ఉన్న ఆలయం వద్ద గంగాలమ్మ జాతర వైభవంగా జరగనుంది.

దస్తావేజు పడిపోయినవి

పిఠాపురం మండలం, రాపర్తి గ్రామానికి చెందిన వీరంరెడ్డి పవన్, S/o. వీర వెంకటరమణ అను నాకు పిఠాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో తేది 18-6-2009 రిజిష్టర్ కాబడిన **దాక్యుమెంటు నెం. 1975/2009** ఒరిజినల్ డాక్యుమెంట్‌ను రాపర్తి నా ఇంటి నుండి 22-3-2025న జిరాక్స్ నిమిత్తం పిఠాపురం బయలుదేరి వెళ్తుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. చుట్టుప్రక్కల ఎంత వెతికినను దొరకలేదు. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చిరునామా: **వీరంరెడ్డి పవన్**
S/o. వీర వెంకటరమణ, డో.నెం. 4-108,
రాపర్తి గ్రామం, పిఠాపురం మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9666377958

దస్తావేజు పడిపోయినవి

పిఠాపురం మండలం, రాపర్తి గ్రామానికి చెందిన వీరంరెడ్డి మహేష్, S/o. వీర వెంకటరమణ అను నాకు పిఠాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ది. 2-6-2007న రిజిష్టర్ కాబడిన **దాక్యుమెంటు నెం. 1550/2007** ఒరిజినల్ డాక్యుమెంట్‌ను రాపర్తి నా ఇంటి నుండి 22-3-2025న జిరాక్స్ నిమిత్తం పిఠాపురం బయలుదేరి వెళ్తుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. చుట్టుప్రక్కల ఎంత వెతికినను దొరకలేదు. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చిరునామా: **వీరంరెడ్డి మహేష్**
S/o. వీర వెంకటరమణ, డో.నెం. 4-108,
రాపర్తి గ్రామం, పిఠాపురం మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9666377958

పాస్‌పోర్ట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, మొగళ్ళమూరు గ్రామానికి చెందిన చింతా కార్తీక్, S/o. గణేష్ కు చెందిన **U 8587602** నెంబరు గల పాస్‌పోర్ట్ పడిపోయినది. ది. 15-03-2025 తేదీన ఇంటి వద్ద నుండి అల్లవరం సెంటర్‌కు పాస్‌పోర్ట్‌ను జిరాక్స్ తీయించుటకు వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

చింతా కార్తీక్
S/o. గణేష్, D.No. 2-219
మొగళ్ళమూరు, అల్లవరం మండలం
సెల్ : 79938 39778

In the Court of the Judicial Magistrate, Yanam
S.T.C. 7/2025

Between:
Nandula Lakshman ...*Complainant*
AND
Valuri Prasad ...*Accused*

To:
Valluri Prasad, son of Joseph, Door No. 6-109, Meesala Chinnayya Peta, Beside Elementary School, Toorangi, Kakinada Rural.

The Complainant instituted a complaint against you pubishable under section 138 of Negotiable Instrument Act. Inspite of notices issued to you for your appearance, you have evading to receive the same and failed to appear before the Hon'ble Court.

Therefore, you hereby informed that the above case stands posted **to 02-04-2025 at 10.00 A.M** for your appearance before the Hon'ble Court. In default, the Hon'ble Court will suitable orders in your absence.

//By Order//
SALADI DURGA SRINIVAS
Advocate, Yanam
Cell: 9849655193

In the Court of the Judicial Magistrate, Yanam
S.T.C. 8/2025

Between:
Nandula Lakshman ...*Complainant*
AND
Valuri Vijaya Kumar ...*Accused*

To:
Valluri Vijaya Kumar, son of Prasad, Door No. 6-109, Meesala Chinnayya Peta, Beside Elementary School, Toorangi, Kakinada Rural.

The Complainant instituted a complaint against you pubishable under section 138 of Negotiable Instrument Act. Inspite of notices issued to you for your appearance, you have evading to receive the same and failed to appear before the Hon'ble Court.

Therefore, you hereby informed that the above case stands posted **to 02-04-2025 at 10.00 A.M** for your appearance before the Hon'ble Court. In default, the Hon'ble Court will suitable orders in your absence.

//By Order//
SALADI DURGA SRINIVAS
Advocate, Yanam
Cell: 9849655193